ఆంధ్రజ్యోతి

## నాట్స్ ఆధ్వర్యంలో

## జులై 2 నుంచి అమెరికా తెలుగు సంబరాలు

హైదరాబాద్: సేవా దృక్పథంతో ఏర్పడిన తెలుగు సంఘం 'నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్)' ఈ ఏడాది జులై 2 నుంచి 4 వరకు ఫ్లోరిడాలోని ఓర్లాండోలో 'అమెరికా తెలుగు సంబరాలు' జరపనుంది. అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ ఏర్పాటు చేస్తున్న ఈ సంబరాలకు ప్రముఖ తెలుగు కవులు, సినీ తారలు హాజరు కానున్నారు. ఉత్తర అమెరికాలోని తెలుగు ప్రజల రోజువారీ జీవితాలను ప్రభావితం చేసే అవసరాలు, సమస్యలను పరిష్కరించేందుకు నార్త్ అమెరికా తెలుగు సొసైటీ(ఎన్ఏటీఎస్)ను ఈ యేడాది ఫిబ్రవరి 28న ఇలినోయిస్‌లోని చికాగోలో ఏర్పాటు చేశారు.

### మరణించిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ఇటీవల అమెరికాలోని సెయింట్ లూయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నలుగురు తెలుగు విద్యార్థుల కుటుంబాలకు నార్త్ అమెరికా తెలుగు సొసైటీ(నాట్స్) 10 వేల డాలర్లు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. చికాగో తెలుగు అసోసియేషన్(సీటీఏ) 11వేల డాలర్ల విరాళాలు సేకరించింది.